జాతీయ చెస్ పోటీలకు జీనియస్ చెస్ అకాడమీ

క్రీడాకారులను అభినందిస్తున్న క్రైం బ్రాంచ్ ఏసీపీ

కొత్తపల్లి, డిసెంబర్ 23: జీనియస్ చెస్ అకాడమీకి చెందిన పలువురు క్రీడాకారులు జాతీయస్థాయి చెస్ పోటీలకు ఎంపికైనట్లు అకాడమీ డైరెక్టర్లు కంకటి అనూప్‌కుమార్, కంకటి కనకయ్య పేర్కొన్నారు. ఈనెల 26 నుంచి 30 వరకు తమిళనాడు రాష్ట్రంలోని వెల్లూర్‌లో జరుగనున్న చదరంగ పోటీల్లో అకాడమీకి చెందిన క్రీడాకారులు పాల్గొంటారన్నారు. అండర్-17 బాలికల విభాగంలో జీ మేఘసంహిత, అండర్-14 బాలికల విభాగంలో ఐ స్లోకాయుక్తి, బాలుర విభాగంలో కె సుప్రీత్ జాతీయ పోటీల్లో పాల్గొననున్నారన్నారు. క్రీడాకారులను క్రైం బ్రాంచ్ ఏసీపీ మాధవి అభినందించారు. కార్యక్రమంలో జీహెచ్ఎస్ అకాడమీ కోచ్‌లు వీ అనూష్‌కుమార్, సృజన్, తరుణ్, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేడు జిల్లా స్థాయి నెట్‌బాల్ ఎంపిక పోటీలు

కొత్తపల్లి, డిసెంబర్ 24 : జిల్లా స్థాయి జూనియర్స్ నెట్‌బాల్ ఎంపిక పోటీలు ఈనెల 24న నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బి వేణుగోపాల్, సర్వర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కరీంనగర్ మంకమ్మతోటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ నెట్‌బాల్ ఎంపిక పోటీలు జరుగుతాయన్నారు. ఇతర వివరాలకు 6281068475 సెల్ నెంబర్‌లో సంప్రదించాలని వారు సూచించారు.

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వాల కృషి

అవగాహన సదస్సులో మత్స్యకారులతో పిట్టల రవీందర్

హుజూరాబాద్‌టౌన్,డిసెంబర్ 23: మత్స్యకారుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్టల రవీందర్, ప్రకృతి పర్యావరణ సంస్థ సీఈవో మూగ జయశ్రీ తెలిపారు. హుజూరాబాద్ మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లిలో కేంద్ర ప్రభుత్వ (ఎస్ఎఫ్ఏసీ) సహకారంతో ప్రకృతి పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో హుజూరాబాద్ ఫిషరీస్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఏర్పాటులో భాగంగా శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు హాజరై మాట్లాడారు. మత్స్యకార ఉత్పత్తి దారుల సంఘాల పాలకవర్గ సభ్యులకు సంఘం పనితీరు, వాటి నిర్వహణపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ రాయితీలు, వ్యవసాయ, చేపల ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం, నాణ్యమైన విత్తనాలు, ఎరువుల వంటి సదుపాయాల గురించి కృషి విజ్ఞాన కేంద్రం మత్స్య శాస్త్రవేత్త ప్రభాకర్ వివరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పడిదం బక్కారెడ్డి, ప్రకృతి పర్యావరణ సంస్థ ప్రతినిధులు నారదాసు ఈశ్వర్, పల్లేర్ల సుమలత, జక్కినవేని గంగాభవాని, మత్స్యకార సంఘం అధ్యక్షులు గంట శ్రీనివాస్, కుమారస్వామి, ఆయా గ్రామాల మత్స్యకార సంఘ డైరెక్టర్లు, సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా వైకుంఠ ఏకాదశి

రాంనగర్‌లో ఉత్సవమూర్తులను ఊరేగిస్తున్న నిర్వాహకులు

కమాన్‌చౌరస్తా/కరీంనగర్ రూరల్/హౌసింగ్ బోర్డు కాలనీ, డిసెంబర్ 23: జిల్లాలోని పలు ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి వేడుకలు వైభవంగా జరిగాయి. ఉదయం నుంచి భక్తులు నగరంలోని పలు ఆలయాల వద్ద బారులు తీరి ఉత్తర ద్వారం నుంచి దైవదర్శనం చేసుకున్నారు. నగరంలోని మార్కెట్ రోడ్డులోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఈవో ఉడుతల వెంకన్న ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మాజీ ఎంపీ బోయిన పల్లి వినోద్‌కుమార్, మేయర్ వై సునీల్‌రావు, కలెక్టర్ పామెలా సత్పతి, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ చంద్రశేఖర్, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు చకిలం గంగాధర్, చకిలం శ్రీనివాస్, నాయకులు, కార్పొరేటర్లు స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే మంకమ్మతోటలోని వేంకటేశ్వర ఆలయంలో డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి హరిశంకర్, కార్పొరేటర్ దిండిగాల మహేశ్, భగత్‌నగర్ జడ్పీ వేంకటేశ్వర ఆలయంలో మేయర్ వై సునీల్ రావు అపర్ణ దంపతులు పూజలు నిర్వహించారు. విద్యానగర్ వేంకటేశ్వర ఆలయంలో, రాంనగర్‌లోని రమాసహిత సత్యనారాయణస్వామి, అభయాంజనేయస్వామి ఆలయంలో, సప్తగిరి కాలనీ కోదండ రామాలయంలో ఉత్తర ద్వార దర్శనం, పల్లకీ సేవ కార్యక్రమాలు నిర్వహించారు. వావిలాలపల్లి రామాలయంలో సంతోషకృష్ణమాచార్యులు ప్రవచనం చేశారు. కరీంనగర్ మండలం చెర్లభూత్కూర్‌లోని మంగళగిరి పానకాల లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో, జూబ్లినగర్‌లోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో, ఎలభోతారంలోని గోపికృష్ణ మందిరంలో, దుర్శేడ్‌లోని వేణుగోపాల స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొత్తపల్లి మున్సిపల్‌లో అయ్యప్ప సేవా సమితి నిర్వాహకులు కంతాల మల్లారెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి భక్తులు కాగడ హారతి ర్యాలీ నిర్వహించారు.

ఇల్లందకుంట/జమ్మికుంట/హుజూరాబాద్ టౌన్/హుజూరాబాద్ రూరల్/వీణవంక, డిసెంబర్ 23: మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో, జమ్మికుంటలోని వేంకటేశ్వరస్వామి, గీతా మందిర్, కొత్తపల్లిలోని ఆంజనేయస్వామి ఆలయాల్లో, హుజూరాబాద్ పట్టణంలోని సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో, కేసీ క్యాంప్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద భక్తులు తెల్లవారు జామునుంచే భక్తులు బారులు తీరి ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకున్నారు. హుజూరాబాద్ మండలంలోని సింగాపూర్, తుమ్మనపల్లి, సింగాపూర్, సిర్సపల్లిలోని ఆలయాల్లో, వీణవంకలోని లక్ష్మీవేంకటేశ్వరస్వామి, శివాలయం, నర్సింగాపూర్ ఉమా మహేశ్వరస్వామి, చల్లూరు వేణుగోపాలస్వామి, అభయాంజనేయ స్వామి, మామిడాలపల్లి వేంకటేశ్వరస్వామి, ఆంజనేయస్వామి, ఎలుబాక అభయాంజనేయస్వామి, గంగారం, కనపర్తిలో రామాలయాల్లో భక్తులు ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నారు.

తిమ్మాపూర్/ తిమ్మాపూర్ రూరల్/ గన్నేరువరం, శంకరపట్నం/ చిగురుమామిడి, డిసెంబర్ 23: తిమ్మాపూర్ మండలంలోని ఎల్ఎండీ కాలనీలో గల వేంకటేశ్వర స్వామి ఆలయంలో, తిమ్మాపూర్ మండలం రేణికుంట తిరుమలప్ప స్వామివారి ఆలయంలో స్వామివారికి సహస్రనామార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గన్నేరువరం మండలం ఖాసీంపేట మానసాదేవి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం కోసం అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. శంకరపట్నం మండలం కొత్తగట్టు శ్రీమత్స్యగిరీంద్రస్వామి ఆలయం, కేశవపట్నం హనుమాన్ ఆలయం, కన్నాపూర్-ధర్మారం శివారులోని శ్రీమాతా వాలీ సుగ్రీవ రామాలయం, తదితర ఆలయాల్లో అర్చకులు పంచామృతాభిషేకాలు, తదితర ప్రత్యేక పూజలు చేశారు. కేశవపట్నం హనుమాన్ ఆలయంలో గీతా జయంతి సందర్భంగా భక్తులు శ్రీమద్భగవద్గీతా పఠనం చేశారు. చిగురుమామిడి మండలంలోని సుందరగిరి, చిన్న ముల్కనూర్, ఇందుర్తి, నవాబ్‌పేట్‌లోని ఆలయాల్లో ఉత్తర ద్వారా దర్శనానికి భక్తులు తరలివచ్చారు.

కరీంనగర్‌లోని ఓ ఆలయంలో స్వామి వారి దర్శనానికి ఉత్తర ద్వారంగుండా వెళ్తున్న భక్తులు

చొప్పదండి, డిసెంబర్ 23: పట్టణంలోని శివకేశవ ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా విష్ణు శ్రీదేవీ భూదేవీ, పార్వతీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవం వేద పండితులు నేత్రపర్వంగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవంలో వైస్‌చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి-సాంబయ్య, అర్చకులు జనగామ సత్యనారాయణ, సింహాచలం మురళి, సింహాచలం ప్రభాకర్, రాఘవులు, వివేకానంద యువజనసంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందకుంట: గరుడ వాహనంపై శ్రీ సీతారామచంద్రస్వామివారి ఉత్సవమూర్తులను ఊరేగిస్తున్న భక్తులు

ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

మానకొండూర్ రూరల్, డిసెంబర్ 23: మానకొండూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో క్రిస్మస్ వేడుకల్లో భాగంగా రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో క్రైస్తవులకు శనివారం క్రిస్మస్ విందుతో పాటు గిఫ్ట్ ప్యాక్‌లను పంపిణీ చేపట్టారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై గిఫ్ట్ ప్యాక్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏసు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ సన్మార్గంలో పయనించాలని కోరారు. కార్యక్రమంలో పాస్టర్ల బృందం గౌరవ అధ్యక్షుడు వోరుగంటి ఆనంద్, నియోజకవర్గ అధ్యక్షుడు జయరాజ్, పాస్టర్లు కుమార్, మోసెస్, ఎమాన్యూల్, రూపస్, ఆశీర్వాదం, వీకీ, శాన్యూల్, ప్రసన్న కుమార్, టి.శాన్యూల్, ఎంపీపీలు ముద్దసాని సులోచన-శ్రీనివాస్‌రెడ్డి, పుట్కూరి వెంకట రమణారెడ్డి, నాయబ్ తహసీల్దార్లు పాల్గొన్నారు.

కరీంనగర్‌లోని పారమిత పాఠశాలలో వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

కరీంనగర్‌లోని డీజీ స్కూల్‌లో క్రిస్మస్ వేషధారణలో చిన్నారులు

కిస్మస్ కానుకలను అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

పాఠశాలల్లో...

చొప్పదండి/కమాన్‌చౌరస్తా/హుజూరాబాద్ రూరల్/కొత్తపల్లి, డిసెంబర్ 23: చొప్పదండి మండలకేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ పాఠశాలలో శనివారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు మేరీమాత, శాంతాక్లాజ్ వేషధారణలతో అలరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లింగారావు, ప్రధానోపాధ్యాయుడు మేడి శంభయ్య పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని పారమిత విద్యాసంస్థలలో చైర్మన్ డాక్టర్ ఈ ప్రసాదరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రిస్మస్ చెట్టు తయారీ, క్రిస్మస్ తాత బొమ్మ చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. బోయవాడ శ్రీచైతన్య విద్యాసంస్థలలో ప్రిన్సిపాల్ పద్మజ ఆధ్వర్యంలో, హనుమాన్‌నగర్‌లోని బ్లూబెల్స్ పాఠశాలలో కరస్పాండెంట్ జంగ సునీతామనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు అలరించాయి. చిన్నారులు ప్రత్యేక దుస్తులలో హాజరై అలరించారు. కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థలలో అధినేత కడారి అనంతరెడ్డి, డైరెక్టర్ కడారి సునీతారెడ్డి ఆధ్వర్యంలో క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వాణీనికేతన్ బాలవిహార్‌లో ఏసు ప్రభువు జననం, వృత్తాంతంపై విద్యార్థుల ప్రదర్శనలు అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వపు ప్రిన్సిపల్ హెన్రీ, హన్మంతరావు, ప్రిన్సిపల్ బి ప్రశాంత్ పాల్గొన్నారు. హుజూరాబాద్ మండలంలోని తుమ్మనపల్లి గ్రామ శివారులో గల ఏకశిల సీబీఎస్ఈ పాఠశాలలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంచారు. కార్యక్రమంలో ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ చిదురాల దినేశ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ నూతి కిరణ్మయి పాల్గొన్నారు.

పీవీకి ఘన నివాళి

హుజూరాబాద్‌టౌన్/రాంనగర్, డిసెంబర్ 23: పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో శనివారం పీవీ 19వ వర్ధంతి సందర్భంగా అలయన్స్ క్లబ్, పీవీ సేవాట్రస్టు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, నేటి నాయకులకు పీవీ స్ఫూర్తిప్రధాత, మార్గదర్శిగా అభివర్ణించారు. కేంద్రప్రభుత్వం ఆయనకు భారతరత్న ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో అలయన్స్ క్లబ్, పీవీ సేవాట్రస్టు అధ్యక్షుడు బత్తుల మనోజ్, ఉపాధ్యక్షులు డా. రామలింగారెడ్డి, తూము వెంకటరెడ్డి, వైద్యులు టీ విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి టీ మాధవరావు, ముక్కెర కన్నయ్య, రావుల తిరుపతిరెడ్డి, రిటైర్డ్ టీచర్ సదానందం, మాజీ సర్పంచ్ పంజాల సుధాకర్, ఎన్ఆర్ఐ ఏ రణదేప్‌రెడ్డి, సాగి శివప్రసాద్‌రావు, రామచంద్రం, వినోద్ పాల్గొన్నారు. అలాగే కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, అసెంబ్లీ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పలువురు నాయకులు హాజరై పీవీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

హుజూరాబాద్‌టౌన్: పీవీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అలయన్స్ క్లబ్, పీవీ సేవాట్రస్టు నిర్వాహకులు

ముగిసిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర

కరీంనగర్ రూరల్: డిసెంబర్ 23: వికసిత్ భారత్ సంకల్పయాత్ర ముగింపు కార్యక్రమాన్ని శనివారం బొమ్మకల్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పురుమల్ల శ్రీనివాస్, బీజేపీ జిల్లా నాయకులు, ఎంపీడీవో దివ్యదర్శన్ రావు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అర్హులైన రైతులకు సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు వివరించారు.

గాగిరెడ్డిపల్లిలో ఘనంగా రైతు దినోత్సవం

చిగురుమామిడి, డిసెంబర్ 23: మండలంలోని గాగిరెడ్డిపల్లిలో జేఫార్మ్ సర్వీసెస్ సహకారంతో ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ గాగిరెడ్డిపల్లి సొసైటీ అధ్యక్షుడు మంద శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి గ్రామ రైతులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ సన్నీల్ల వెంకటేశ్, ఉప సర్పంచ్ అన్నాడి మల్లికార్జున్ రెడ్డి, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

'జ్యోతిష్మతి, కిట్స్'లో ఫ్రెషర్స్ డే

తిమ్మాపూర్ రూరల్/ హుజూరాబాద్ రూరల్, డిసెంబర్ 23:విద్యార్థులు పట్టుదలతో ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలు సాధించాలని జ్యోతిష్మతి విద్యాసంస్థల చైర్మన్ జువ్వాడి సాగర్ రావు అన్నారు. శనివారం తిమ్మాపూర్‌లోని జ్యోతిష్మతి అటానమస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ రావు, అకాడమిక్ అండ్ ఆడిట్ డీన్ డాక్టర్ పి. కే వైశాలి, స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ సంపత్ రావు పాల్గొన్నారు. అలాగే హుజూరాబాద్ రూరల్ మండలంలోని సింగాపూర్ కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో సీఎస్సీ, ఏఐఎంల్, ఈఈఈ విద్యార్థులకు శనివారం ఫ్రెషర్స్ డే నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కందుకూరి శంకరయ్య, ఆయా బ్రాంచీల హెచ్‌వోడీలు డాక్టర్ రాజేశ్వరరావు, డాక్టర్ కెప్టెన్ కే రవీంద్రబాబు, డాక్టర్ యోగేష్ పుండలిక్ పాల్గొన్నారు.

తిమ్మాపూర్ రూరల్: ఫ్రెషర్స్ డే వేడుకలలో మాట్లాడుతున్న సాగర్‌రావు

అనస్తీషియా జాతీయ కార్యవర్గంలో జిల్లా వాసి

రామకృష్ణారెడ్డి

జమ్మికుంట, డిసెంబర్ 23: మత్తు వైద్యుల(అనస్తీషియా) సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ ఎం రామకృష్ణారెడ్డి ఎన్నికయ్యారు. వీణవంక మండలం వల్భాపూర్‌కు చెందిన రామకృష్ణారెడ్డి రంగారెడ్డి జిల్లా చేవెళ్లలోని పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కళాశాలలో సూపరింటెండెంట్, అనస్తీషియా ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఆయన విద్యాభ్యాసం అంతా జమ్మికుంటలోనే సాగింది. స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాలలో 1985లో ఎస్సెస్సీ, ఆ తర్వాత ఆదర్శ కళాశాలలో ఇంటర్, డిగ్రీ పూర్తి చేశారు. వైద్య వృత్తిని ఎంచుకుని ప్రజలకు సేవలందిస్తున్నారు. కాగా, జమ్మికుంట ప్రాంతానికి చెందిన డాక్టర్ రామకృష్ణారెడ్డి జాతీయ స్థాయి పదవికి ఎన్నికవడంపై ఇక్కడి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయనకు అభినందనలు తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, డిసెంబర్ 23: నగరంలోని 33/11కేవీ భగత్‌నగర్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 10నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్-2 ఏడీఈ సుధీర్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భగత్‌నగర్, ముకరంపుర, విఘ్నేశ్వర కాలనీ, వెంకటేశ్వర కాలనీ, ఎన్జీవోస్ కాలనీ, ఎర్రగుట్టపల్లి, కట్టరాంపూర్ ఏరియా, అంబేద్కర్ స్టేడియం, కలెక్టర్ కాంప్లెక్స్, బస్టాండ్ ఏరియా, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, ఎల్ఐసీ ఆఫీస్ ఏరియా, తిరుమల్ నగర్, గణేష్ నగర్, హనుమాన్ నగర్, దోబీవాడ, కమాన్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలన్నారు.

26న సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

తెలంగాణచౌక్, డిసెంబర్ 23: భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఈనెల 26న ఘనంగా నిర్వహించాలని పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. నగరంలోని పార్టీ కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవనంలో శనివారం ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ కౌన్సిల్ సమావేశానికి హాజరై మాట్లాడారు. గ్రామగ్రామాన పార్టీ జెండాలను ఎగురవేసి ర్యాలీలు, సభలను, సమావేశాలను చేపట్టాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కొయ్యడ సృజన్‌కుమార్, కేదారి, అశోక్, స్వామి, లక్ష్మి, కసిరెడ్డి సరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

డీఈవో పాఠశాలల తనిఖీ

కమాన్‌చౌరస్తా/శంకరపట్నం, డిసెంబర్ 23: నగరంలోని సప్తగిరి కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కేశవపట్నం జడ్పీ ఉన్నత పాఠశాలను శనివారం డీఈవో సీహెచ్‌వీఎస్ జనార్దన్ రావు ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగి, సరైన సమాధానాలు చెప్పిన వారికి బహుమతులు అందజేశారు. ఇక్కడ సెక్టోరియల్ అధికారి కె.అశోక్ రెడ్డి, ఎంఈవో మధుసూదనాచారి, ప్రధానోపాధ్యాయుడు రాజేందర్, రిసోర్స్‌పర్సన్లు శ్రీనివాస్, వెంకటేశ్‌ప్రసాద్ పాల్గొన్నారు.

వాగేశ్వరిలో మెగా ప్లేస్మెంట్ డ్రైవ్

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 23: జిల్లా కేంద్రంలోని వాగేశ్వరి ఉమెన్స్ డిగ్రీ, పీజీ కళాశాలలో ఆధ్వర్యంలో మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో మొత్తం 275 మంది విద్యార్థులు పాల్గొనగా 158 మంది విద్యార్థులు వివిధ కంపెనీలకు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. చైర్మన్ బీవీఆర్ గోపాల్‌రెడ్డి నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాళ్లు డాక్టర్ వెంకటరెడ్డి, లింగమూర్తి, సతీష్ గౌడ్, వైస్ ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

HIGH COURT FOR THE STATE OF TELANGANA: AT HYDERABAD

CRL. P. No. 9260 OF 2023

BETWEEN:

Singireddy Swamy Reddy, S/o. Raja ReddyAged about 53 years, Occ: Agriculture & Single Window Chairman of Primary Agricultural Society, R/o. 2-23, Alugunur, Karimnagar Municipal Corporation Karimnagar District ...Petitioner/Accused

AND

1. The State of Telangana through SHO.LMD Police Station, Thimmapur Mandal, Karimnagar District, Rep. by Public Prosecutor, High Court, Hyderabad. ...Respondent/Complainant
2. Koduri Pochaiah, S/o. Veeraiah Aged about 76 years. Occ: Ex-Home Guard R/o. H. No. 6-3-2, Peddapalli Road Durgamma Gadda, Municipal Corporation Karimnagar, Karimnagar District. ...Respondent/ De-facto Complainant

NOTICE

This above said Criminal Petition vide CRLP No. 9260/2023 filed by the petitioner named Singireddy Swamy Reddy before the Hon'ble High Court seeking to quash the proceedings in Special Sc No.254 of 2022 including Orders in Criminal Miscellaneous Petition No.579 of 2022 in Crime No. 60 of 2016 on the file of Special Sessions Judge for trial of offences under SCs /ST (POA) Act, Karimnagar- cum- III Additional Sessions Judge at Karimnagar.

When the above said criminal petition is listed before the Hon ble High Court on 22/09/2023 and the Hon ble High Court was pleased to pass an interim order in IA No.1 of 2023 staying all further proceedings in Special SC No.254 of 2022 as per as the petitioner is concerned as prayed, till 29/11/2023 and the matter is posted on 29/11/2023 by permitting the Counsel for the petitioner is also to take out personal notice to the 2nd respondent in the petition.

Accordingly, the personal notice was sent to the 2nd respondent through RPAD dated 27/09/2023 and the same had been returned as addressee left without instruction because of which the petitioner filed a petition vide IA No.3/2023 permitting the petitioner to publish the notice in a daily news paper calling upon the 2nd respondent to appear in the above matter either in person or though his counsel and the Hon'ble High Court was pleased to allow the above IA vide its orders dated 18/12/2023 permitting the petitioner to carry out the publication of notice in local circulation of newspaper i.e., Namaste Telangana on or before **28/12/2023.** Accordingly, this notice is published informing the 2nd respondent in the above case to appear in person or through his Counsel and defend the matter, if any in the next date of hearing. The matter is listed **on 28/12/2023.**

Place:Hyderabad Date:23/12/2023

Sd/- **KANDI RAMCHANDRA REDDY**
DASAM SRIDHAR
Counsel For The Petitioner, Advocates,Hyderabad.

మాట్లాడుతున్న న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వెంకటేశ్

జిల్లా జైలులో న్యాయ విజ్ఞాన సదస్సు

రాంనగర్, డిసెంబర్ 23 : జిల్లా జైలులో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి వెంకటేశ్ జైలులో ఖైదీలకు కల్పిస్తున్న వసతులు, న్యాయసేవ, ఆరోగ్య సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జైలులో నిర్వహిస్తున్న క్యాంటీన్, ఫోన్ సౌకర్యం, దవాఖాన, లైబ్రరీ, ఇండస్ట్రీయల్‌ను పరిశీలించి అధికారులను అభినందించారు. అనంతరం ఖైదీలకు పోక్సో యాక్టు, మోటార్ వెహికల్‌యాక్టు, సీనియర్ సిటిజన్, 498-ఏ, ఎన్‌డీపీఎస్ యాక్టుల గురించి అవగాహన కల్పించారు. మహిళా జైలును కూడా సందర్శించి, వారికి అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. వివిధ కేసుల్లో జైలుకు వచ్చిన వారికి లాయర్‌ను పెట్టుకునే స్థోమత లేకుంటే ప్రభుత్వ లాయర్‌ను నియమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ సమ్మయ్య, జైలర్లు శ్రీనివాస్, డిప్యూటీ జైలర్లు సుధాకర్‌రెడ్డి, రమేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఫిజీషియన్ డే

విద్యానగర్, డిసెంబర్ 23 : కరీంనగర్‌లో జాతీయ ఫిజీషియన్ డే వేడుకలు శనివారం రాత్రి కరీంనగర్‌లోని ఐఎంఏ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫిజీషియన్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎం విజయమోహన్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ, వ్యాధుల నియంత్రణలో ఫిజీషియన్ వైద్యులదే ముఖ్య పాత్ర ఉంటుందన్నారు. అనంతరం ఎలెక్టెడ్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంకటేశ్వర్లు, కోశాధికారి చైతన్యరెడ్డి, ఎలెక్టెడ్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సంజయ్, కల్బుందే, శేష శైలజ, సురేశ్, తిరుపతిరావు, రఘు రామన్, లక్ష్మణ్ వడ్డెబోయిన తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న ఫిజీషియన్లు

వేడుకల్లో పాల్గొన్న నిర్వాహకులు

ఘనంగా ఫిట్ డాక్ జిమ్ వార్షికోత్సవం

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 23: జిల్లా కేంద్రంలోని వావిలాలపల్లి ఫిట్ డాక్ జిమ్ 5వ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఏఆర్ డీసీపీ సీ ప్రతాప్, ఇండియన్ రెడ్ క్రాస్